భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

అల్లాదుర్గం: దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి



రామాయంపేట: దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్



చిన్నశంకరంపేట: దరఖాస్తులు స్వీకరిస్తున్న తహశీల్దార్ మన్నన్

అల్లాదుర్గం, జూన్ 10: పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. మంగళవారం అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్‌లో నిర్వహించిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సుకు ఆమె హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ.. రైతులు భూములకు సంబంధించి ఇచ్చిన ఫిర్యాదులపై తహసీల్దార్ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. అక్కడ సమస్యలు పరిష్కారం కాకపోతే ఆర్డీవో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇవ్వాలి

శివ్వంపేట, జూన్ 10: తాము సాగుచేసుకుంటున్న భూములను రెగ్యులరైజ్ చేసి పట్టా పాసుబుక్కులు అందజేయాలని రైతులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఉసిరికపల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు సర్వేనంబర్ 276 కొండయ్యగారి కుంట భూములను 30 ఏండ్లుగా 34 మంది రైతులు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. పాస్‌బుక్కులు లేకపోవడంతో తాము బ్యాంకు రుణాలు, సంక్షేమ పథకాలు పొందలేక పోతున్నామని, అధికారులు స్పందించి తమకు పట్టా పాసుబుక్కులు అందజేయాలని డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుష్మ, బీజేపీ యువ నాయకులు అశోక్‌సాదుల, రైతులు నల్ల బాలయ్య, సాదుల భాస్కర్, పోతరాజు బాలేశ్, నీరుడి బాలేష్, మల్లేశ్, సహదేవ్, రమేశ్, సాదుల లింగం, కుందనపల్లి సహదేవ్, లచ్చయ్య, దుర్గయ్య, లక్ష్మణ్, శివరాములు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే సదస్సులు

రామాయంపేట, జూన్ 10 : రైతుల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నదని రామాయంపేట తహసీల్దార్ రజినీకుమారి అన్నారు. రామాయంపేట మండలంలోని అక్కన్నపేటలో రెవెన్యూ సదస్సును ఆమె ప్రారంభించి రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు పెండింగ్‌లో ఉన్న తమ భూ సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యదర్శి సరిత, ఆర్ఐ గౌస్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టేక్మాల్ మండలంలో...

టేక్మాల్, జూన్ 10: అపరిష్కృతంగా ఉన్న భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తుల సీరాం తెలిపారు. మండలంలోని అచ్చన్నపల్లి, హసన్ మహ్మద్‌పల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ సాయిశ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

చిన్నశంకరంపేటలో...

చిన్నశంకరంపేట, జూన్ 10: భూభారతితోనే భూసమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ మన్నన్ తెలిపారు. మండలంలోని దర్పల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతులు భూసమస్యలపై అధికారులకు దరఖాస్తులు అందజేశారు. రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ మక్తలో..

రేగోడ్, జూన్ 10: మండల పరిధిలోని వెంకటాపూర్ మక్తలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మెదక్ ఆర్డీవో రమాదేవి పాల్గొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. సదస్సులో తహసీల్దార్ దత్తారెడ్డి, ఆర్ఐ ఫిరోజ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా కంఠారెడ్డి పుట్టినరోజు వేడుకలు

రామాయంపేట: మెదక్ చౌరస్తాలో కంఠారెడ్డి పుట్టినరోజు వేడుకలు

చిన్నశంకరంపేట: రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిజాంపేట: కేక్ కట్ చేస్తున్న మండల బీఆర్ఎస్ నాయకులు

నిజాంపేట, జూన్ 10: నిజాంపేటలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ ఆవరణలో బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎల్లమ్మ ఆలయంలో కంఠారెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి కంఠారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ జై బీఆర్ఎస్.. అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, మాజీ సర్పంచులు అరుణ్‌కుమార్, నారాగౌడ్, మాజీ ఎంపీటీసీలు చింతల స్వామి, వెంకటస్వామి, యూత్ మండల అధ్యక్షుడు రాజు, నాయకులు రాములు, బాల్‌రెడ్డి, ఎల్లంయాదవ్, దుర్గయ్య, రాజునాయక్, కనకరాజు, మహేశ్, లక్ష్మీనారాయణ, నగేశ్, మహిపాల్, మల్లేశ్ పాల్గొన్నారు.

రామాయంపేటలో...

రామాయంపేట, జూన్ 10 : బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకలను రామాయంపేట పట్టణంలో ఘనంగా జరిపారు. పట్టణంలోని మహంకాళి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు. మెదక్ రోడ్డు వద్ద కేకును కట్‌చేసి ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో రామాయంపేట పురపాలిక మాజీ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బానప్పగారి నర్సారెడ్డి, మైసా గౌడ్, ఎస్‌కే హైమద్, రాజేందర్, భాను, రాజు యాదవ్, చింతల రాములు, కన్నపురం కృష్ణాగౌడ్ ఉన్నారు.

చిన్నశంకరంపేటలో...

చిన్నశంకరంపేట, జూన్ 10: బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పుట్టినరోజు వేడుకలు చిన్నశంకరంపేటలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు

వెల్దుర్తి: బోనాల ఊరేగింపులో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

వెల్దుర్తి, జూన్ 10: వెల్దుర్తిలోని రేణుకా ఎల్లమ్మ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం అమ్మవారికి విశేషాలంకరణ, అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రేణుకాఎల్లమ్మ, పుట్టు ఎల్లమ్మలకు మహిళలు పట్టువస్త్రాలు సమర్పించి, ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం జోగినిల నృత్యాలు, శివసత్తుల శిగాల మధ్య పటాకులు కాల్చుతూ బోనాలు ఊరేగించి దేవతా మూర్తులకు సమర్పించారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి నాయకులతో కలిసి బోనాల ఊరేగింపులో పాల్గొని, ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడసంఘం అధ్యర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు, గౌడసంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

ఏడుపాయల్లో పల్లకీసేవ

పాపన్నపేట, జూన్ 10: పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీమాత సన్నిధిలో మంగళవారం రాత్రి పల్లకీ సేవ నిర్వహించారు. ప్రతి పౌర్ణమి రోజు ఇక్కడ పల్లకీ సేవ నిర్వహిస్తుంటారు. ముందుగా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ధర్నా

ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టు సంఘాల నాయకులు

నర్సాపూర్, జూన్10: సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టును ఖండిస్తూ నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు పలు జర్నలిస్టు సంఘాల నాయకులు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు భిక్షపతి, సుధాకర్, వెంకటేశ్ గౌడ్, అశోక్‌రెడ్డి, షబ్బు, శ్రీనివాస్, వినోద్, మహేశ్, సుధాకర్, భిక్షపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

టేక్మాల్: ఇంటింటికీ వెళ్లి బడిలో చేర్పించాలని కోరుతున్న ఉపాధ్యాయులు

టేక్మాల్, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ టేక్మాల్‌లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అమీరొద్దీన్, మాధవీలత, రమాదేవి, అశోక్ పాల్గొన్నారు.

కామారం గిరిజన తండాలో..

చిన్నశంకరంపేట, జూన్ 10: మండలంలోని కామారం గిరిజన తండాలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం హెచ్ఎం విజయ్, ఉపాధ్యాయురాలు కవిత ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి బడీడు పిల్లల్ని బడికి పంపించాలంటూ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని, అన్ని సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు.

డ్యాన్స్‌లో ప్రతిభ చాటాలి

సీఐని సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న లారెన్సు డ్యాన్స్ మాస్టర్ కొడపర్తి ప్రశాంత్

రామాయంపేట, జూన్ 10: ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని రామాయంపేట సీఐ వెంకటరాజగౌడ్ అన్నారు.మంగళవారం రామాయంపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో లారెన్స్ డ్యాన్స్ అకాడమీ మాస్టర్ కొడపర్తి ప్రశాంత్ తన పదో వార్షికోత్సవాలను జరిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ వెంకటరాజగౌడ్, ఎస్సై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. చిన్నారులకు, యువతకు డ్యాన్సులో ప్రతిభను చాటేలా శిక్షణ ఇవ్వడంపై అభినందించారు. ఎస్‌కే హైమద్, శ్రీనివాస్, శంకర్‌గౌడ్, కార్తీక్ యాదవ్, బద్రి, అభి, శంకర్, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

ఇండ్లు నిర్మించుకోవాలి

అల్లాదుర్గం, జూన్ 10: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మించుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. అల్లాదుర్గం మండలంలోని 400 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను మంగళవారం అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేషారెడ్డి, బల్‌రాం పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి హోంగార్డు మృతి

శివరాం నాయక్ (ఫైల్)

కొల్చారం, జూన్ 10: బైక్ అదుపుతప్పి హోంగార్డు మృతిచెందిన ఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... నర్సాపూర్ మండలం ఇబ్రహీంబాద్‌కు చెందిన మునావత్ శివరాం నాయక్ కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం విధులు ముగించుకుని మెదక్ వైపు వెళ్తుండగా పోతంశెట్టిపల్లి శివారులోని హనుమాన్ బండల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు చేరుకోగానే ద్విచక్రవాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మెదక్ డిపో ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. దీంతో హోంగార్డు శివరాం నాయక్ అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని మెదక్ ఏరియా దవాఖానకు తరలించారు. కొల్చారం ఎస్ఐ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తాం

- జడ్పీ సీఈవో మల్లయ్య

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో మల్లయ్య

పెద్దశంకరంపేట, జూన్ 10: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మెదక్ జడ్పీ సీఈవో మల్లయ్య అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట లోని మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల గురించి ఎంపీడీవో షాకీర్ అలీని అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. సీఈవో వెంట ఏపీవో నవాజుద్దీన్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

కాట్రియాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

రామాయంపేట, జూన్ 10: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ మొక్కలు నాటి వాటిని కాపాడాలని గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీశైలం, ఆయుష్ యోగా మాస్టర్ భరత్ పిలుపునిచ్చారు. మంగళవారం రామాయంపేట మండలంలోని కాట్రియాలలో పంచాయతీ కార్యాలయ ఆవరణతో పాటు గ్రామ ప్రధాన రహదారుల్లో మొక్కలు నాటారు. అనంతరం యోగా మాస్టర్ మద్దెల భరత్ గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణ, యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యాములు, సరళ, రాణి, చంద్రకళ, చాకలి శ్యాం, సత్యం, రమేశ్, సతీశ్‌కుమార్, నరేశ్, సత్యపాల్ పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించాలి

19వ వార్డులో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 10: ఇంటి చెత్తను బయట వేయకుండా మున్సిపల్ చెత్త వాహనాలకు అందించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మున్సిపాలిటీల్లో చేపట్టతున్న వంద రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం 19వ వార్డులో కమిషనర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వీధుల్లో తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రతలపై ప్రజలకు వివరించారు. ఇంటిలోని తడి, పొడి చెత్తను బయట వేయకుండా మున్సిపల్ చెత్త వాహనాలకు అందించాలని, పట్టణాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరుతూ ఇంటింటా అవగాహన కల్పించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మహేశ్, ఎఈ బాలసాయగౌడ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీల నిర్వహణకు నిధులివ్వాలి

ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న ఆయా గ్రామాల కార్యదర్శులు

చిలిపిచెడ్, జూన్ 10: గ్రామ పంచాయతీల్లో నిధుల కొరతతో సమస్యలు పరిష్కరించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇంతకాలం చిన్నచిన్న ఖర్చులు జేబు నుంచి వెచ్చించామని పంచాయతీ కార్యదర్శులు మంగళవారం చిలిపిచెడ్ ఎంపీడీవో ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. చిలిపిచెడ్, చండూర్, ఫైజాబాద్ తదితర గ్రామాల కార్యదర్శులు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసి సమస్యలు చెప్పుకొన్నారు. అనంతరం చిలిపిచెడ్ మండల గ్రామ కార్యదర్శుల అధ్యక్షుడు జితేందర్ మాట్లాడుతూ.. ఏడాదికి పైగా ప్రత్యేక అధికారుల పాలనలో జీపీలు కొనసాగుతున్నాయని, దీంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పైసా నిధులు విడుదల కాకపోవడంతో పంచాయతీల నిర్వహణ భారంగా మారిందన్నారు. మార్చిలో ఇంటి పన్నులు, షాపుల అద్దెలు, ఇతర ట్యాక్స్‌లు వసూలు చేసి వాటిని ట్రెజరీ ఖాతాల్లో జమ చేశామని, కానీ.. వాటిని సైతం పూర్తిస్థాయిలో వినియోగించడానికి వీలు లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు.

ఆధునిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు

రామాయంపేట: పంటల దిగుబడిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రామాయంపేట, జూన్ 10: రైతులు వ్యవసాయంలో ఆధునిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు డా.ప్రతాప్‌రెడ్డి, డా.భాస్కర్, డా.గౌతమిలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కోనాపూర్‌కు విచ్చేసిన కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్తలు రైతులకు పంటల దిగుబడిపై అవగాహన కల్పించారు. జీవన ఎరువులైన పచ్చి రొట్ట, జీలుగ, జనుము విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. విత్తనాలు విత్తుకునే ముందు దుక్కిని కలియ దున్నితే దిగుబడి బాగుంటుందన్నారు. పంటలకు సేంద్రియ ఎరువులైన జీవామృతం వాడితే తక్కువ ఖర్చుతో పంటల దిగుబడి అధికంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో రామాయంపేట వ్యవసాయ శాఖ డివిజన్ ఇన్‌చార్జి సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ, అంతర్జాతీయ సంస్థ ప్రతినిధులు మధు మంజరి, ఏఈవోలు ప్రవీణ్, సాయికృష్ణ, కోనాపూర్ రైతులు కరికె విద్యాసాగర్, సిద్దిరాములు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ప్రయోజనాలు

పాపన్నపేట, జూన్ 10: రైతులు తమ భూసార పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు మహేంద్ర కుమార్, అంబిక సోనీ అన్నారు. వికసిత సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఎల్లాపూర్‌లో రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి పంటకు మొదలు మట్టి పరీక్షలు నిర్వహించడం ద్వారా భూమిలో పోషకాలను బట్టి ఏ మేరకు ఎరువులు వాడాలో తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ప్రసాద్, సాయిప్రసాద్, చిన్నబాబు, రవికుమార్, ఏడీఏ విజయ నిర్మల, ఏవో నాగమాధురి, ఏఈవోలు అభిలాష్, జనార్దన్, రజిత తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీరాం

పాపన్నపేట, జూన్ 10: సీజనల్ వాధులపై అప్రమత్తంగా ఉండాలని, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో శ్రీరాం సూచించారు. మంగళవారం మండలంలోని పొడ్చన్‌పల్లి పాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో దోమలతో రోగాలు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా ప్రోగ్రాం అధికారి హరిప్రసాద్, వైద్యులు దీక్షా, ప్రదీప్, సూపర్‌వైజర్ అలీ, ఏఎన్ఎంలు ఉన్నారు.

మొక్కలు నాటండి

మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

నర్సాపూర్, జూన్ 10: ప్రతి మహిళ ఒక మొక్కను నాటి సమాజానికి అంకితం చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని రాంచంద్రాపూర్ గ్రామైక్య సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని ప్రతినెల క్రమం తప్పకుండా జరిపే గ్రామైక్య సంఘ సమావేశాలకు మహిళా సంఘ సభ్యులు హాజరుకావాలని తెలిపారు. అలాగే ప్రతి ఇంట నుండి వెళ్లే చెత్తను తడిపొడి చెత్తగా వేరుచేసి వ్యక్తిగత ఆరోగ్యం, స్వచ్ఛ సాధనలో ప్రతిఒక్కరూ పాలుపంచుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో మధులత, ఏపీఎం గౌరీశంకర్, సీసీలు, కార్యదర్శి నీరజ, గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

వలసలు నివారించాలి

అల్లాదుర్గం, జూన్ 10: ఉపాధి కూలీలకు పని కల్పించి గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించాలని జడ్పీ సీఈవో ఎల్లయ్య సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఉపాధి కూలీలకు గిట్టుబాటు కూలి లభించేలా పనికల్పించాలన్నారు. హరితహారంలో మండలానికి నిర్దేశించిన 82వేల మొక్కల లక్ష్యాన్ని జూలై చివరి వరకు పూర్తిచేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

పాఠశాలలు శుభ్రంగా ఉంచాలి

పాపన్నపేట: మాట్లాడుతున్న ఎంఈవో ప్రతాప్‌రెడ్డి



పెద్దశంకరంపేట: మాట్లాడుతున్న ఎంఈవో

పాపన్నపేట, జూన్ 10: పారిశుధ్య కార్మికులతో పాటు మధ్యాహ్న భోజనం నిర్వాహకులు పాఠశాల పరిసరాలతో పాటు వంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, శుభ్రత పాటించాలని ఎంఈవో ప్రతాప్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలల పారిశుధ్య కార్మికులతో పాటు, పాపన్నపేట కాంప్లెక్స్ పరిధిలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ.. గురువారం నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పిచ్చి మొక్కలు, గడ్డి, చెత్తా చెదారాన్ని తొలిగించి పాఠశాలలు శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పారిశుధ్య కార్మికులపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మహేశ్వర్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

పెద్దశంకరంపేట, జూన్ 10 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈవో వెంకటేశం ఆదేశించారు. మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, స్కావెంజర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించే బాధ్యత హెచ్ఎంలపై ఉందన్నారు. హెచ్ఎంలు విజయ్‌కుమార్, విఠల్ పాల్గొన్నారు.

స్కావెంజర్లు అందుబాటులో ఉండాలి

రామాయంపేట, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రతకు స్కావెంజర్లు ముందుండాలని మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ ఏర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరైన స్కావెంజర్లకు ఒకరోజు పాటు శిక్షణనిచ్చారు. ప్రతి పాఠశాలలోని శుభ్రతను పాటించాలని, పాఠశాలలో టాయిలెట్లు శుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలను విరివిగా పెంచే బాధ్యత కూడా స్కావెంజర్లదేనని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏ పాఠశాలలోనైనా శుభ్రత పాటించకుంటే ఆ పాఠశాలకు చెందిన స్కావెంజర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌పీలు సంతోష్, శ్రీకాంత్, రాజు, శంకర్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ

కొల్చారం, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఎంఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మండలంలోని కాంప్లెక్స్ పాఠశాలల హెచ్ఎంలతో పాటు వంట కార్మికులకు శిక్షణనిచ్చారు. వంట పాత్రలు శుభ్రంగా ఉంచాలని, శుభ్రమైన కూరగాయలు ఉపయోగించాలని, స్వచ్ఛమైన నీటిని వంటకు